జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 10 | మార్చి | 2026 ◆ పేజీలు : 5

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

## ఎమ్మెల్యే రాగమయి




**సత్తుపల్లి మార్చి 9 (ప్రజాజ్యోతి):** మహిళలు అనేక రంగాల్లో రాణించి, ఉన్నత స్థితిలో ఉండి,కుటుంబానికి అండగా ఉండాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణం లోని జలగం వెంగళరావు డిగ్రీ కళా శాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను మున్సిపల్ కమిషనర్ నరసింహ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మిగతా 2 లో...

# అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

- మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు
- హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ పై సూచనలు జారీ చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం అదనపు కలెక్టర్, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై జిల్లా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో మహిళా దినోత్సవం సందర్భంగా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని

మిగతా 2 లో...




# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- హస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ్యం పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో పారిశుద్ధ్యం పనులు నిర్వహించాలి
- ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం పనులు పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం నగరం శ్రీనివాస నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రం ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కలెక్టర్ పరిశీలించారు.ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోకుండా ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగులకు వైద్యం కు ఉపయోగించిన వ్యర్థాలు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో తిరుగుతూ ఓపి సేవలు, ఐపీ సేవలు, డ్రగ్ స్టోర్ రూంలో

మిగతా 2 లో...

# తుమ్మల కృషి ఖమ్మంలో సింథటిక్ ట్రాక్

- క్రీడా సదుపాయాల దిశగా మంత్రి తుమ్మల అడుగులు
- రూ.8.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల అథ్లెటిక్ ట్రాక్
- పటేల్ స్టేడియంలో శరవేగంగా నిర్మాణ పనులు
- పది రోజుల్లో అందుబాటులోకి రానున్న ట్రాక్
- జాతీయ, అంతర్జాతీయ పోటీలకు వేదికగా సర్దార్ పటేల్ స్టేడియం
- ఖమ్మం యువత, క్రీడాకారుల్లో ఆనందోత్సాహాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** ఖమ్మంలో సర్దార్ పటేల్ స్టేడియం త్వరలో అత్యాధునిక క్రీడా సదుపాయాలతో కొత్త రూపుతో క్రీడలకు నూతన వేదిక కానుంది.క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాల శిక్షణ కల్పించాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.8.50 కోట్ల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో చేపట్టిన ఈ పనులు శరవేగంగా సాగుతుండగా, మరో పది రోజుల్లో పూర్తి చేసుకొని అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలోని

మిగతా 2 లో...

# విద్యతోనే సమాజంలో విలువలు పెరుగుతాయి... డాక్టర్ మట్టా

- ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా10 విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



2 లో...

## అర్హులైన బాలికలకు పూర్తి స్థాయిలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న బాలికలకు హెచ్.పీ.వి. టీకా అందించడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా వచ్చే క్యాన్సర్ ను కట్టడి చేసే అవకాశం ఉంటుందని అన్నారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సి.హెచ్.సి. లు నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, కల్లూరు, మధిర, పెనుబల్లి, సత్తుపల్లి, వైరా ఏరియా ఆసుపత్రి నందు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు వ్యాక్సినేషన్ అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువు తున్న బాలికల్లో 14వ సంవత్సరం పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలోకి వస్తున్న ఆడపిల్లలందరూ తల్లిదండ్రులతో ఏదైనా సి.హెచ్.సి., జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి తప్పనిసరిగా హెచ్.పి.వి. వాక్సినేషన్ తీసుకునేలా మండల విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకునేటట్లు ఆదేశాలు జారీ చేయాలని డిఈఓను ఆదేశించారు.బాలికల తల్లిదండ్రుల ఆమోదంతోనే హెచ్.పీ.వి. టీకా వేస్తామని, హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ అనంతరం అరగంట పాటు పరిశీలించిన తర్వాత వారిని పంపడం జరుగుతుందని, ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, జిల్లా వ్యాప్తంగా 11 వేల 460 మంది బాలికలు 14 సంవత్సరాలు పూర్తి చేసుకొని 15 సంవత్సరాల వరకు వయస్సు మధ్య ఉండవచ్చని అంచనా ఉందని, వీరందరికీ వ్యాక్సినేషన్ అందించాలని తెలిపారు. హెచ్.పీ.వి. టీకా వేసుకోవడం వల్ల కలిగే లాభాలను తల్లిదండ్రులకు విస్తృతంగా వివరించి అధిక సంఖ్యలో బాలికలకు టీకా అందేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు.మార్చి 8 నుంచి మార్చి 14 వరకు గ్లకోమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్లకోమా ఎటువంటి లక్షణాలు లేకుండా కంటి చూపు ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, కంటిపై ఎటువంటి ఒత్తిడి ఉన్న వెంటనే పరిశీలించి అవసరమైన చికిత్స తీసుకోవాలని అన్నారు.గ్లకోమా పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవసరమైన ఐఈసి మెటీరియల్ తయారు చేసి ప్రతి గ్రామ పంచాయతీ,అంగన్వాడి కేంద్రాలకు అందించాలని అదనపు కలెక్టర్ డిఎం అండ్ హెచ్ఓ ను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో విలువలు పెరుగుతాయి... డాక్టర్ మట్టా

- ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా10 విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**సత్తుపల్లి మార్చి09(ప్రజా జ్యోతి ):** ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉండాలంటే చదివే జీవనాధారం అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 పరీక్షలు దగ్గర పడుతుండటంతో, విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్లు, పెన్నులు ఆషా స్వచ్ఛంద సంస్థ ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు అనే ఆయుధంతో విజయాన్ని సాధించవచ్చు అని,ఒక మనిషి స్థితిగతులను మార్చేది చదివేనని,ప్రతి విద్యార్థి చక్కగా చదివి మంచి గోల్ పెట్టుకుని, ఉద్యోగం సంపాదించితే సమాజానికి,ఆ పాఠశాలకు, తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుందని విద్యార్థులకు తెలియజేశారు. ఒత్తిడి లేకుండా పది పరీక్షలు రాసి, అందరూ పాస్ అవ్వాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కమల కుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...

(మొదటి పేజీ తరువాయి...)

గత రోజుల్లో కంటే ప్రస్తుత రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లోనూ ముందు ఉన్నారని, మంచిగా చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకుంటూ,కుటుంబానికి అండగా ఉంటున్నారని, ప్రతి ఒక్కరు కష్టపడాలి, సంపాదించుకోవాలి, అభివృద్ధిలో ముందు ఉండాలని, మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని, వారి అభివృద్ధి కోసం మహిళలకు హయ్యర్ బస్సులు, వ్యాపారాలు కోసం రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలను అందిస్తూ వారికి చేయూతగా ఉంటుందని, ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకొని అభివృద్ధిలో ముందుండాలని కోరారు. అనంతరం విద్యార్థులకు, మహిళలకు ఆటల్ పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, మహిళలను పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మహిళలు కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిపుష్టికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

మందుల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతం నుండి వచ్చినది, వచ్చి ఎంత సమయం అయింది, సమస్య ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది,గర్భిణిలకు ప్రత్యేక సేవలు,సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐపి ఎంత మంది, ఏ ఏ వ్యాధులకు ఎక్కువగా వస్తున్నది అడిగారు.ఎంసిహెచ్, ఎన్సీడి, ఇడిడి రిజిస్టర్ లను పరిశీలించారు.వైద్య పరిక్షల సాంపిల్స్ కలెక్షన్స్ గురించి, ఎంత మందికి పరీక్షలు




చేసింది అడిగి తెలుసు కున్నారు. పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణులను సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ★జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర మందులు సరిపోను స్టాక్ ఉండాలని, అవసరమైన మందులకు వెంట వెంటనే ఇండెంట్ పెట్టాలని అన్నారు. మందుల లభ్యత, ఎక్కువగా అవసరమయ్యే మందులు నిల్వ ఉండేలా చూడాలన్నారు. రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రావ ద్దన్నారు. ఏ ఎ న్ఎ ం, ఆ శాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొరత లేకుండా చూడాలన్నారు. కావాల్సిన ఏఎన్ఎం, ఆశాల గురించి, వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ క్రొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది,మందులు,వనరుల కల్పన కు చర్యలు తీసుకోవాలని, పట్టణ ఆరోగ్య కేంద్రాలు సమర్ధవంతంగా పనిచేస్తే, ప్రజలకు దగ్గర్లో వైద్య సేవలు అందడంతో పాటు, జిల్లా కేంద్ర ఆసుపత్రికి రోగుల తాకిడి తగ్గుతుందని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డి.ఎం.హెచ్.వో. డా. రామారావు, డిప్యూటీ డి.ఎం.హెచ్.వో. డా. వేణు మాధవ్, వైద్యాధికారులు డా. సమీరా, డా. సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తుమ్మల కృషి ఖమ్మంలో సింథటిక్ ట్రాక్

(మొదటి పేజీ తరువాయి...)

సర్దార్ పటేల్ స్టేడియంలో అత్యాధునిక సౌకర్యాలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కొనసాగుతోంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా ఈ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. సుమారు రూ.8.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఖమ్మం స్టేడియం జాతీయ, అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు అనువైన వేదికగా మారనుంది.క్రీడా సదుపాయాల దిశగా తుమ్మల అడుగులు ఖమ్మం జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.జిల్లాలోని స్టేడియాల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.క్రీడాకారులకు అవసరమైన శిక్షణా వేదికలు,ఇతర సౌకర్యాలను సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు. సింథటిక్ ట్రాక్ తో అద్భుత ప్రయోజనాలు సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం వల్ల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు లభించనున్నాయి. ఈ ట్రాక్ మన్నికైన, స్థిరమైన, సురక్షితమైన ఉపరితలాన్ని కలిగి ఉండటం వల్ల అథ్లెట్లు వేగవంతమైన సమయాలను సాధించడానికి సహాయపడుతుంది. అలాగే గాయాల ప్రమాదం తగ్గించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో కూడా ఈ ట్రాక్ పై శిక్షణ కొనసాగించవచ్చు. కనీస నిర్వహణతోనే దీర్ఘకాలం ఉపయోగించుకునేలా ఇది రూపొందించబడింది. సహజ మట్టి ట్రాక్ తో పోలిస్తే సింథటిక్ ట్రాక్ అథ్లెట్లకు మెరుగైన ఉపరితలం,సౌకర్యం అందిస్తుంది. మట్టి ట్రాక్ పై సాధన చేసి సింథటిక్ ట్రాక్ పై పోటీల్లో పాల్గొన్నప్పుడు సుమారు 1.5 నుండి 2 సెకన్ల వరకు తేడా రావడం వల్ల పతకాలు కోల్పోయే పరిస్థితులు ఎదురవుతాయని క్రీడా నిపుణులు చెబుతున్నారు. అందువల్ల జిల్లా స్థాయి నుంచే సింథటిక్ ట్రాక్ పై శిక్షణ చాలా అవసరమని వారు అభిప్రాయపడుతున్నారు. క్రీడాకారుల్లో ఆనందం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్మిస్తున్న ఈ ట్రాక్ వల్ల ఖమ్మం జిల్లా యువతకు అథ్లెటిక్స్ లో మరింత ప్రోత్సాహం లభించనుంది. ఇప్పటికే సీఎం కప్–2024 క్రీడా పోటీలలో రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు 12 బంగారు పతకాలు సాధించడం విశేషం. సర్దార్ పటేల్ స్టేడియంలో శిక్షణ పొందిన ఈ క్రీడాకారుల విజయాలు జిల్లాలో అథ్లెటిక్స్ కు ఉన్న ప్రతిభను చాటుతున్నాయి. ఇప్పుడు సింథటిక్ ట్రాక్ అందుబాటులోకి వస్తే జిల్లాలో మరింత మంది క్రీడాకారులు జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు పెరుగుతాయని క్రీడాభిమానులు భావిస్తున్నారు. ఖమ్మం నగరంలో ఈ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు క్రీడాభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ట్రాక్ ప్రత్యేకతలు సర్దార్ పటేల్ స్టేడియంలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్రూ.8.50 కోట్ల వ్యయం తో నిర్మాణం అంతర్జాతీయ ప్రమాణాలతో ట్రాక్ ఏర్పాటు అన్ని వాతావరణాలకు అనుకూలం,గాయాల ప్రమా దం తగ్గింపు, వేగవంతమైన ప్రదర్శనకు సహకారం జాతీయ, అంతర్జాతీయ పోటీల నిర్వహణకు అనువైన వేదిక అన్నారు.

## రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని ప్రజావాణిలో వినతి

**కారేపల్లి, మార్చి 9, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం విశ్వనాధపల్లి గ్రామపంచాయతీలో విశ్వనాథపల్లి, రెవెన్యూలోని సర్వే నెంబర్ 360 లో స్కూల్ బిల్డింగు, రెవెన్యూ డొంకా, పల్లె ప్రకృతి వనంకు ఇతరులకు పట్టా పాస్ బుక్ జారీచేసిన దానిని రద్దు చేయాలని కోరుతూ సర్పంచ్ ఇస్లావత్ రాజు సోమవారం ప్రజావాణిలో తహసిల్దార్ అనంతుల రమేష్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ 1970 సంవత్సరం లో అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్గా జలగం వెంగళరావు ఉన్న సమయంలో నిర్మించినటువంటి పాఠశాల భవన సముదాయం నకు ప్రారంభోత్సవం చేశారనీ తెలిపారు. అప్పటికే ఇదే సర్వే నెంబర్లు ఇల్లందు, కారేపల్లి ,విశ్వనాధపల్లి, పాత లింగాల, బూడిదంపాడు ,గ్రామాలను కలుపుతూ ఖమ్మంకు పోవు రెవెన్యూ డొంక ఉన్నది .సర్వే నెంబర్ 360 పట్టాదారుగా పుచ్చకాయల ఈశ్వరమ్మ పేరున రెవెన్యూ రికార్డులో వచ్చుచున్నది. ఆ తరువాత 30.5.2002న అప్పటి సర్పంచ్ మాలోత్ గుజరి అధ్యక్షతన మరో రెండు అదనపు గదులు ,ప్రహరిగోడ నిర్మించుటకు గ్రామ సభ తీర్మానం చేసి నిర్మించడం జరిగిందన్నారు. మరల 28.2.2008 లో అప్పటి సర్పంచ్ బానోత్ బాల్య అధ్యక్షతన జెడ్ పి పి ఎస్ స్కూలు లో మరుగుదొడ్లు ,పిఎస్ లో అదనపు గదులు తీర్మానం చేసి, నిర్మాణ పనులు పూర్తి చేశాడన్నారు .ఈ మొత్తం స్థలము సుమారుగా ఒక ఎకరములో నిర్మించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పల్లె ప్రకృతి వనం కొరకు సుమారు 20కుంటల భూమిలో మొక్కలు పెంచారు. దాంతో మొత్తం కలిసి 2.20 కుంటల భూమి కలదన్నారు. ఇట్టి నెంబర్లో ధరణి పోర్టల్ వచ్చిన



తర్వాత ఇల్లందు నివాసి అయిన రెళ్ళ సత్యనారాయణ అనే వ్యక్తికి మొత్తము నెంబరు భూమిని, సదరు వ్యక్తికి పట్టాదారు పాసు బుక్కు జారీ చేశారనీ తెలిపారు .రోడ్డు, స్కూలు, పల్లె ప్రకృతి వనంకు సంబంధించిన 2.20 కుంటల భూమిని మినహాయించకుండా పాస్ బుక్ ఇచ్చారన్నారు. అలాగే 361 సర్వే నెంబర్ లో వాటర్ ట్యాంక్, మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మించారనీ , అయితే ఈ భూమి కి కూడా సదరు వ్యక్తికి పాస్ బుక్ మంజూరు అయినదనీ తెలిపారు. ఈ రెండు నెంబర్లలో సుమారు 3 ఎకరాల భూమి కి రైతుబంధు, రైతు భరోసా పొందుతున్నాడు. కావున ఇట్టి దానిపై ఈ 3 ఎకరాల భూమిని పాసుబుక్కులో తొలగించి, స్కూలు, రోడ్డు, వాటర్ ట్యాంక్, పల్లె ప్రకృతి వనము నకు సంబంధించి సర్వే చేసి, రెవెన్యూ రికార్డులలో నమోదు చేయగలరని ఎమ్మార్వో కు మనవి చేసుకున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరపు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మొగిలిచర్ల మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# హెచ్.పి.వి వ్యాక్సిన్ మహిళలకు వరం...ఎమ్మెల్యే రాగమయి





- హెచ్.పి.వి వ్యాక్సిన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి మార్చి09(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో ప్రజలు ఎంతోమంది కనపడని క్యాన్సర్ తో బాధపడుతుంటే,క్యాన్సర్ కు ఏదైనా వ్యాక్సిన్ ఉంటే బాగుంటది అనే ధోరణిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వ్యాక్సిన్ ఏర్పాటు చేశారు. సోమవారం హెచ్.పి.వి వ్యాక్సిన్ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మండల పరిధిలోని గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు స్వయంగా వ్యాక్సిన్ ను వేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మహిళలకు ఈ వ్యాక్సిన్ ఒక వరం లాంటిదని,దీని ద్వారా గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ నివారణకు,14 ఏళ్ల బాలికలకు, హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇంత విలువైన వ్యాక్సిన్ వృధా కాకుండా వైద్యులు సిబ్బంది పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. ఈ వ్యాక్సినేషన్ వేసిన 30 నిమిషాల వరకు వైద్యుల అబ్జర్వేషన్లో ఉండాలని, వ్యాక్సిన్ వేయించుకునేవారు కాళీ కడుపుతో ఉండకూడదని, అదేవిధంగా ఓటిపి కోసం తల్లిదండ్రుల సంరక్షకుల మొబైల్ నెంబర్ అందుబాటులో ఉండాలని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజలు ఈ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత,సత్తుపల్లి కౌన్సిలర్లు, కాంగ్రెస్ పట్టణ నాయకులు, వైద్యులు హాస్పటల్ సిబ్బంది ఉన్నారు.

## మిలియన్ మార్చ్ కు అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు



**నేలకొండపల్లి, మార్చి 9 ప్రజా జ్యోతి :** తెలంగాణ అమరువీరుల ను స్మరించుకునేందుకు మంగళవారం హైద్రాబాద్ లో తలపెట్టిన చలో గన్పార్క్ ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం గ్రేట్ మిలియన్ మార్చ్ డే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మిలియన్ మార్చ్ లో గ్రామా గ్రామానా పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. గ్రేట్ మిలియన్ మార్చ్ డే విజయవంతం చేసి తెలంగాణ అమరవీరుల ను స్మరించకుందామని పేర్కొన్నారు. తెలంగాణ హక్కుల దినంగా పాటించేందుకు ప్రతీ ఉద్యమకారులు అమరువీరుల స్థూపం వద్ద కు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యమాలకుసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ నాయకులు తీగ రాములు, మందడి వెంకటేశ్వరరావు, జీ.అంజి, ఎస్.యాకయ్య, కె.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి చైర్ పర్సన్ ..రెహనా కమల్

- ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక పై 5కే రన్



**సత్తుపల్లి మార్చి09(ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజాపాలన. ప్రగతి ప్రణాళిక పై 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో 5కే రన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొని, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి పాత సెంటర్ వరకు పట్టణ పరిశుభ్రతపై ర్యాలీ తీసి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రజలకు అందిస్తుందని, 99 రోజుల్లో పట్టడం సుందరంగా తీర్చబడుతుందని, పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని, డ్రైనేజీలు, పరిశుభ్రత, స్థలాలు క్లీన్ చేయడం, పట్టణ ప్రజలకు కావలసిన ఏర్పాటు చేయటం,వంటి కార్యక్రమాలు చేస్తున్నాము కాబట్టి,పట్టణ ప్రజలందరూ సహకరించి అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వార్డు కౌన్సిలర్లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీలు ఏర్పాటు చేయాలి

- సూపర్వైజర్ సంధ్యారాణి.



**కల్లూరు మార్చి09(ప్రజా జ్యోతి )** అంగన్వాడీ కేంద్రంలో టీచర్ అధ్యక్షతన ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీలు ఏర్పాటు చేయాలని కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి తెలిపారు. గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించిన అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ కల్లూరు 11 అంగన్వాడీ కేంద్రంలో టీచర్ శ్రీలక్ష్మి అధ్యక్షతన వార్డ్ కౌన్సిలర్లు ఎండి ఇస్మాయిల్, దార్ల నరసింహారావు పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ సపోర్టింగ్ కమిటీ పనిచేస్తుందని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు నరసింహారావు, ఇస్మాయిల్ మాట్లాడుతూ ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులందరి సమన్వయము, సహకారంతో అంగన్వాడీ కేంద్రం అభివృద్ధి, లబ్దిదారుల సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులు, ఏఎన్ఎం రజిని, ఆశ కార్యకర్త రాఘవేంద్ర కుమారి, ఆయా రవీంద్ర పద్మకుమారి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10వేల వేతనాన్ని ఇవ్వాలి

- ఏ.ఐ.టి.యు.సి
- సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కు అందజేత



**సత్తుపల్లి మార్చి09(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్నం భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ..10వేల రూపాయల వేతనాన్ని అమలు చేసి,ఉద్యోగ భద్రత కల్పించి, 2026 బడ్జెట్లో నిధులు కేటాయించి అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మటరు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ కే. శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు తాళ్లూరు లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెపొంగు మల్లేష్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, మెనూ చార్జీలు పెంచాలని భోజన కార్మికులకు ఈఎస్ఐ.పిఎఫ్. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శ షేక్ రాకేమున్నేసా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహాదేవ లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు జక్కంపూడి వెంకటలక్ష్మి, సీతమ్మ, పూచి రమణ, వెంకటమ్మ, తిరుపతమ్మ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- గ్రామ సర్పంచ్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** పాపటపల్లి గ్రామంలో లో సోమవారం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులను ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ అధికారులు నిర్వ హించారు. గ్రామంలోని ఖాళీ స్థలాలను శుభ్రం చేయడంతోపాటు డ్రైయినేజీల్లో మురుగును తొల గిం చారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు యూఉరి వెంకట్ నారాయణ మా ట్లాడుతూ.. ప్రజలు పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలని, వ్యర్థాలను ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంటవేయకుండా సహకరించాలన్నారు. పారిశుద్ధ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమా లు నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో గ్రామ సెక్రెటరీ, గ్రామ దీపికలు, ఆశా వర్కర్లు, గ్రామ పల్లె దావకాన డాక్టర్, అక్కెనపల్లి ఉపేందర్, వార్డ్ నెంబర్ శ్రీను,గ్రామ సిబ్బంది, పాల్గొన్నారు.

## దారి వెంట ముళ్ళకంప తొలగింపు

**కారేపల్లి, మార్చి 9, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర అభివృద్ధి దేయంగా ప్రవేశ పెట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజా ప్రాణన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి స్మశాన వాటికకు వెళ్ళు మార్గంలో చెడు కంప చెత్త పెరిగి ప్రజలు దారి వెంట పోవడానికి చాలా ఇబ్బందిగా ఉన్నది. ఈ సమస్యపై సర్పంచ్ పూ సం ఎల్లయ్య,కార్యదర్శి కే. అనుష, పాలకమండలి స్పందించి సోమవారం దారి వెంట ఉన్న ముళ్ళకంప,చెత్తాచెదారంను పోక్లేన్ తో తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, వార్డు సభ్యుడు భూక్య రమేష్, గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని తిరుపతయ్య,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఒక దేశ అభివృద్ధి చెందాలంటే గ్రామ అభివృద్ధి పైన ఆధారపడి ఉంటుందని గ్రామాల అభివృద్ధి సాధిస్తేనే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలేనని ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో ముత్యాలమ్మ రోడ్డు సుమారు 5 లక్షల రూపాయలు మంజూరు కాగా రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభించారు ఇదే సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి వాటిని అమలు చేస్తున్నామని గ్రామాభివృద్ధి ద్యేయంగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కష్టపడి పనిచేస్తున్న బట్టి విక్రమార్క గారికి మనం ఎప్పుడు రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లమందల అనసూయ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలూరు వెంకటేశ్వర్ రెడ్డి కే పి ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత యరమల పూర్ణ చంద్రారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి చావా రామకృష్ణ ఇనగాలి గ్రామ శాఖ అధ్యక్షులు రత్నాల్ రెడ్డి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీపాషా గొల్లమందల బిక్షాలు నందిగం మోహన్ రావు పొట్ట పింజర రవి పుల్లయ్య వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకి (హెచ్ పి వి)ఇంజక్షన్ ఇప్పించండి

- గర్భాశయ క్యాన్సర్ నుండి కాపాడండి
- మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మరియు వైస్ చైర్మన్ ధని కుమార్



**మధిర ప్రజా జ్యోతి** మధిరలోని 100 పడకల ఆసుపత్రి వద్ద మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మరియు వైస్ చైర్మన్ కోన ధనికుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు ఆదేశాల మేరకు పాఠశాల యుక్త వయసు కల్గిన ఆడపిల్లలకు హ్యూమన్ పాపులోమా వైరస్ (హెచ్ పివి ) అనగా గర్భశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణ కోసం అందించే వాక్సిన్ 14 సంవత్సరాల నిండి 15 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు చేయించగలరని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రమణ నాయక్ మరియు ఇతర వార్డుల కౌన్సిలర్లు ల, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి కళ్యాణం

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో చిన్నవెంకటగిరి గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది.



# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్,కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వకర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 2025-26 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు.జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఏ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటిసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.విజయ లక్ష్మీ, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఎస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్బీఐ ఎల్డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజీత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత - మన అందరి బాధ్యత

- సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలో పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పీహెచ్ సీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు పాల్గొని తన పంచాయతీ పారిశుధ్య సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ద్వారా ఈ కార్యక్రమంను చేపట్టినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మనం అందరూ పరిసరాల పారిశుద్యంలో భాగస్వామ్యం కలిగి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లముడి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య, ఎఎన్ఎమ్ రాజేశ్వరి, వార్డు మెంబెర్ లు ఆశ కార్యకర్తలు అంగన్వాడీ ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజక వర్గంలో పిడమర్తి పర్యటన

**వేంసూరు మార్చి 9 ప్రజాజ్యోతి**

సత్తుపల్లి నియోజకవర్గం లో ఎస్ సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పర్యటన చేశారు ఇటీవల కాలంలో మరణించిన వారికి నివాళులు అర్పించి వారి కుటుంబలకు ఓదార్పు నిచ్చారు.



## అమిటీ ఇండియా ప్రోడక్ట్ పై అవగాహన సదస్సు



**కారేపల్లి,మార్చి08, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల ప్రజలకు అమీటి ఇండియా సంస్థ ఫ్రాంచైజీ ద్వారా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, సైకిళ్లను ఆరోగ్యపరమైన ప్రోడక్ట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు నిర్వాహకులు హన్మకొండ రమేష్ తెలిపారు.అమీటి ఇండియా సంస్థ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోని హనుమకొండ కాంప్లెక్స్ లో సంస్థ ప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ త్వరలో బస్ స్టాండ్ సెంటర్ హన్మకొండ కాంప్లెక్స్,డిసిసిబి బ్యాంక్ పై అంతస్తులో అమిటీ ఇండియా సంస్థ ద్వారా ఆయుష్ హెల్త్ అండ్ వెల్ నెస్ ఉత్పత్తులు, మనుషుల ఆరోగ్యానికి సంబంధించిన మ్యాగ్నెటిక్ సంబంధిత వస్తువులు లభ్యమవుతాయని తెలిపారు. ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మార్కెటింగ్ టీమ్ పని చేస్తుందని అన్నారు.అమిటీ ఇండియా ద్వారా డైరెక్ట్ సెలింగ్ విధానంలో వెల్నెస్ వస్తువులు బయో మాగ్నెటిక్ థెరపీ మ్యాట్రస్లతో పాటు జీవనశైలి ఉత్పత్తులు,వైవిధ్యభరితమైన ఉత్పత్తులను అందించడం జరుగుతుందని తెలిపారు.ఆయుర్వేదం సంబంధిత రోగనిరోధక శక్తికి మద్దతుగా నిలిచే సహజ ఆయుర్వేద మందులు, అధిక-నాణ్యత గల వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ దుగ్గినేని శ్రీనివాసరావు, సాయిని తిరుపతయ్య,చెరుకూరి నరసయ్య, వాసిరెడ్డి సంపత్, ఓరుగంటి రంగా,బానోత్ మోతిలాల్, గేటు కారేపల్లి ఉప సర్పంచ్ సామేలు, అదెర్ల రామారావు,సంస్థ మార్కెటింగ్ ప్రతినిధులు శేఖర్,తదితరులు పాల్గొన్నారు

# సమాజ నిర్మాణంలో స్త్రీలదే కీలక పాత్ర

- గుండాల కవిత
- యస్.బి.ఐ.టి. లో ఘనంగా అంత ర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్త్రీ అనేక పాత్రలలో తన వంతుగ సమాజ నిర్మాణంలో కీలక పాత్రను పోషిస్తునట్లు యస్.బి.ఐ.టి. కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు.కుటుంబ వ్యవస్థను బలపర చడంతో ఆర్థికంగా,సామాజికంగా స్థిరమైన దేశాన్ని నిర్మించగలుగుతన్నారని అభిప్రాయపడ్డారు. సోమవారం స్థానిక కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడకులలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కవిత జ్యోతిప్రజ్వలన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ శాతాబ్దాలుగా అనుభవించిన అణిచివేతను, అసమానతలను గుర్తు చేస్తూ నేడు ఆకాశంలో సగం-అవకాశాలలో సగం అని ఉద్యమించే స్థాయికి ఎదగడానికి పోరాడిన స్త్రీ మూర్తులను కొనియాడారు.మహిళలు తమపై తాము నమ్మకం కలిగి ఉండాలని,తద్వారా స్వయం శక్తిగా ఎదిగే అవకాశం ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. కేవలం 15000 మంది మహిళలతో ఆరంభమైన మహిళా ఉద్యమం నేడు ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకునే స్థాయికి తీసుకురాగలిగిందని, ఇది స్త్రీ శక్తికి నిదర్శనం అని అభిప్రాయపడ్డారు. అధిక పని గంటలు, తక్కువ వేతనం, ఓటు హక్కు లేకపోవడం వంటి సామాజిక రుగ్మతులను ఇలా పోరాడి సాధించినవేనని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ స్త్రీలను పూజించక పోయినా, గౌరవించటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రిన్సిపల్ డా జి. రాజకుమార్ మాట్లాడుతూ మహిళలు బయటి ప్రపంచాన్ని అర్థంచేసుకుని తన పాత్రను దిద్దుకోవాలని తద్వారా దేశాభివృద్ధిలో తన కంటూ స్థానాన్ని నిర్మించుకోవాలని సూచించారు. తదనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శన,సాంప్రదాయ వేషధారణ మరియు వ్యాసరచన పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, మహిళా అధ్యాపకులు డా కె. స్ఫూర్తి, డా సుప్రియామీనన్, డా పద్మావతి, డా కె. యోజన, యస్. నాగమణి, యన్. సవిత, యస్. సరిత, పి. గ్లోరివిక్టోరియా, పి. హిమబింధు, కె. మీనా, సాహిస్తామీర్జా,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీ చిరకాల కల నెరవేరనుంది

- 6 కోట్ల నిధులతో త్వరలో కర్కట్ట నిర్మాణం..
- వైస్ చైర్మన్ కట్ల సంతోష్ కృషితో ఎమ్మెల్యే ప్రపోజల్..





**ఖమ్మం వైరా: మార్చి 9 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో భాగమైన ఇందిరమ్మ కాలనీ గత 2 దశాబ్దాలుగా వరద ముంపుకి గురవుతోంది. అక్కడ నివసిస్తున్న ప్రజలు వరదల ముంపుకి గురైనప్పుడల్లా అధికారులు ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో తల దాచుకుంటూ వస్తున్నారు. సుమారు 20 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీలో నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చిన ప్లాట్ లలో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు వర్షాకాలంలో వచ్చే వరద ముంపు అడ్డంకిగా మారింది. భారీ వర్షాలు వచ్చినప్పుడల్ల, కాలనీకి ఆనుకొని పారుతున్న నల్లవాగు పొంగి కాలనీలో ఇండ్లు సగానికి పైగా వరద ముంపుకి గురవుతున్నాయి. అధికారులు అక్కడ ఉన్న కాలనీ నివాసులను పునరావాస కేంద్రాలకు తరలించడం ఆనవాయితీగా మారింది. పూర్తి స్థాయిలో పరిష్కారం మాత్రం పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించలేదు. నల్లవాగు వరదనీరు కాలనీలోకి రాకుండా కరకట్ట నిర్మించడానికి 6 కోట్ల రూపాయలు నిధులు అవసరం ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. ఫిబ్రవరి మాసంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హామీ ఇచ్చినట్టుగా, 9వ వార్డులో కట్ల సంతోష్ ని గెలిపిస్తే ముంపుకి గురవుతున్న కాలనీని కాపాడటానికి ఎంత ఖర్చైనా కర్కట్ట నిర్మిస్తామని వాగ్దానం చేసిన విధంగానే, కాలనీ చుట్టూ కరకట్టకయ్యే ఖర్చుని లెక్క కట్టారు. 6 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనాకొచ్చారు. దాంతో ఎమ్మెల్యే నిధులు కోసం ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించినట్లు తెలిసింది. ఈ మొత్తం వ్యవహారం వెనక మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ వేగంగా పావులు కదిపినట్టు తెలిసింది. చిరు వ్యాపారులుగా, వ్యవసాయ కూలీలుగా, కార్మిక కూలీలుగా ఉన్న పేద కుటుంబాలకు శాశ్వత పరిష్కారం దిశగా కట్ల సంతోష్ ఆలోచన చేసి, 6 కోట్ల నిధులు ఎమ్మెల్యే సహకారంతో కరకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టటం ప్రజల్లో హర్ష వ్యక్తం అవుతుంది. కట్ట నిర్మాణం జరిగితే ఇందిరమ్మ కాలనీ చిరకాల కోరిక త్వరలో నెరవేరనుంది, తమ కష్టాలు తీరుతాయని కాలనీ వాసులు ఆకాంక్షిస్తున్నారు. గత ప్రభుత్వం తమ గోడు వినలేదని ఓట్లు దండుకొని, గెలిచిన తర్వాత తమ బాధలు పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోయారు. కట్ల సంతోష్ గెలుపుతో తమ కష్టాలు నెరవేరనున్నాయని కాలనీవాసులు బలంగా నమ్ముతున్నారు. ప్రజా సమస్యలను త్వరతగతిన పూర్తి చేస్తున్న సంతోష్ కి రుణపడి ఉంటామని కాలనీ ప్రజలు తమ మనసులోని మాటలను వ్యక్తం చేస్తున్నారు. గత మేజర్ పంచాయతీలో ఎస్టీ రిజర్వేషన్ అయినప్పుడు బానోతు వాలి సర్పంచ్ గా ఉన్న సమయంలో తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. అదేవిధంగా తొలి మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ పాలనలో కూడా అవినీతి మరకలు అంటుకున్నాయి. ఇప్పుడు ఎన్నికైన పురపాలక సంఘం చైర్మన్ గా డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఇద్దరు నాయకుల సమన్వయ పాలనలో మున్సిపాలిటీ వేగంక అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఈ ప్రాంత వాసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారం పుష్కలంగా ఉండటంతో పాటు, ప్రత్యేకంగా కాంగ్రెస్ సీనియర్ రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి ఆశీస్సులు ఉండటంతో నిధులు సులభంగా తీసుకొచ్చే అవకాశం ఉంటుందని ప్రజలు ఆశిస్తున్నారు. తమ కష్టాలు తీరుతాయని ఇందిరమ్మ కాలనీ వాసులు ఆకాంక్షిస్తున్నారు.

## ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం...!

- సామాజిక సేవలో దూసుకపోతున్న రాంబాబు
- సామాజిక కార్యకర్త తెలగమళ్ల రాంబాబు కు ప్రశంసలు



**నేలకొండపల్లి, మార్చి 9 ప్రజా జ్యోతి:** ఎర్రటి ఎండలో కిలో మీటర్ల దూరం పనికి వెళ్లాల్సి వస్తుంది...మధ్యాహ్నం ఇంటికి వచ్చే సమయంలో భగభగమండే ఎండ ను తట్టుకోలేక ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నారు...వారి బాధలను గుర్తించిన సామాజిక కార్యకర్త కూలీలకు అండగా నిలిచాడు..వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ లో ఉపాధి హమీ పథకం పనులకు కూలీలు దాదాపు రెండు కిలో మీటర్ల దూరం వరకు వెళ్లాల్సి వస్తుంది. ప్రతీ రోజు ఎండకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త తెలగమళ్ల రాంబాబు ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం కల్పించాలని నిర్ణయించుకున్నాడు అంతే... గ్రామానికి చెందిన ఆటోలను కూలీలను "పని వద్ద కు తీసుకెళ్లటం...పని తరువాత ఇంటికి తీసుకరావటం కోసం ప్రత్యేకంగా ఆటో సౌకర్యం కల్పించారు. ప్రతీ ఆటో కు రూ.200 చొప్పున చెల్లిస్తున్నాడు. సోమవారం రోజు ఆరు ఆటోలను ఏర్పాటు చేసి 60 మంది కూలీలను ఆటోల ద్వారా తరలించాడు. ఉపాధి కూలీలకు ఆటో సౌకర్యం కల్పించిన సామాజిక కార్యకర్త ను గ్రామస్తులు అభినందించారు. గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ తనకంటే ప్రత్యేక స్థానం ను సంపాధించికుంటున్నారు. యువత ను ఐక్యం చేసి సామాజిక కార్యక్రమాలలో స్పీడ్ పెంచారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన సదస్సలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడారు... ఉపాధి కూలీల ఇబ్బందిని స్వయంగా చూశా.. ఎండలో వస్తున్న సమయంలో వారిని చూసి బాధ అనిపించింది. ఎంత ఇబ్బందైనా సరే... వారికి ఉపాధి పనులు అయ్యే వరకు ఆటో సౌకర్యం కల్పిస్తానని పేర్కొన్నారు. తన గ్రామస్తులకు సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉంది.

## ప్రమాద బీమా మన కుటుంబానికి ఎంతో అండ



**వేంసూరు మార్చి 9 ప్రజాజ్యోతి** ఇటీవల కాలంలో లింగపాలెం గ్రామంలో రాంపల్లి ఈశ్వర చారి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో 25,000 పాలసీ తీసుకున్నారు. తీసుకున్న 9 నెలలకు కరెంట్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించగా అతని యొక్క నామిని అయిన రాంపల్లి విజయ కి కంపెనీ నుండి 9,10,000 రూపాయిల బీమా చెక్కు ను, ప్రతి నెల 3,750 రూపాయలు చొప్పున 2039 వరకు పెన్షన్ మొత్తం 15 లక్షల 85 వేలు రూపాయలు చెక్కును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద చేతుల మీదుగా సోమవారం రోజు చెర్రీస్ రెస్టారెంట్లో అందించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కంపెనీ డీజీమ్ సతీష్ డీమ్ భరత్, మేనేజర్ శ్రీనివాస్, బీడీమ్ వెంకట్, సేల్స్ ఆఫీసర్ బొంతు సతీష్, బర్నపాడు నాని, రాజశేఖర్ రెడ్డి, నడిపల్లి సుందర్రావు, సత్తుపల్లి బ్రాంచ్ ఇతర డెవలప్మెంట్ ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్ అందరు పాల్గొనడం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ మాట్లాడుతూ మన జీవితం మన చేతి లో లేదని, మనం నిత్యం ఎన్నో పనుల మీద బిజీగా ఉంటామని, మన సంపాదనలో కొంత సంపాదనని జీవిత బీమా లో పొదుపు చేయగలిగితే, మన కుటుంబానికి ఎంతో అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. తదుపరి డిజిఎం సతీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండడం తమ బాధ్యతగా భావించి సరైన బీమా కలిగి ఉండాలని, సంపాదించే యజమాని అకాల మర ణం చెన్నితే తన యొక్క కుటుంబానికి అండగా ఉండేదే ప్రమాద బీమా అని, మా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో మీరు బీమా చెల్లించినట్లయితే మీకు ఎప్పటికీ కొండంత అండగా మా సంస్థ ఉంటుందని, ఇప్పటికీ వంద శాతం పాలసీదారులకు క్లైమ్ అందించిన సంస్థల్లో మా సంస్థ ఒకటని తెలియజేయడం జరిగింది.